# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - I (TELUGU VERSION)

| | | |
|---|---|---|
| సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40 |
| సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30 |

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4 × 1 = 4

1. వేసవి కాలంలో కోల్‌కతాతో పోలిస్తే డార్జిలింగ్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఎందుకు ఉంటుంది?

2. కేరళలోని పెరుమట్టి గ్రామానికి సంబంధించిన భూగర్భ జలాలపై కోర్టులో రెండు పరస్పర విరుద్ధ తీర్పులు వెలువడ్డాయి. ఇలా ఎందుకు జరిగింది?

3. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలను రాయండి.

4. కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నకు జవాబు రాయండి.

ప్రశ్న: ద్వీపకల్పంలోని పీఠభూమి ఏది? దాని సరిహద్దులను రాయండి.




### సెక్షన్ – II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 2 = 10

5. సేవారంగం ఇతర రంగాల కంటే ఎందుకు భిన్నమైంది?

6. మానవ తప్పిదాల వల్ల నీరు వృథా అవుతోంది. దీని నివారణకు మీరు ఇచ్చే సూచనలు ఏవి?

**7.** కింద ఇచ్చిన నదులను హిమాలయ నదులు, ద్వీపకల్ప నదులు, ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర భాగంలో పుట్టిన గంగానదీ వ్యవస్థకు చెందిన నదులుగా వర్గీకరించండి.

గోదావరి, సింధు, చంబల్, కృష్ణ, మహానది, సింధ్, బ్రహ్మపుత్ర, బేత్వా, గంగ, కేన్, కావేరి, సోన్.

| హిమాలయ నదులు | ద్వీపకల్ప నదులు | గంగానదీ వ్యవస్థకు చెందిన నదులు |
|---|---|---|
| | | |

**8.** 19వ శతాబ్దం నుంచి భూగోళం చాలా వేగంగా వేడెక్కుతోంది అని అంటున్నారు. ఇలా జరగడానికి మానవుడు ఎంతవరకు కారకుడు?

**9.** కింది 'పై' చార్టులను చూసి ప్రశ్నలకు జవాబులు రాయండి.




ప్రశ్నలు:

(i) 1972 – 73లో ఏ రంగంలో జి.డి.పి. వాటా తక్కువగా ఉంది?

(ii) 1972 – 73లో వ్యవసాయపరంగా 43% ఉన్న జి.డి.పి. వాటా 2009 – 2010లో 17% కి తగ్గిపోయింది. ఎందుకిలా జరిగింది?

## సెక్షన్ – III

సూచనలు: **1)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**2)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది. **4 × 4 = 16**

**10.** భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు? దీనికి గల కారణాలను తెలపండి.

(లేదా)

భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.

**11.** హిమాచల్‌ప్రదేశ్‌లో పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. అధిక శాతం మంది పిల్లలకు వారి పాఠశాల అనుభవం ఎంతో సంతోషదాయకంగా ఉంది. చంబా గ్రామంలో 4వ తరగతి చదువుతున్న నేహా 'టీచరు మమ్మల్ని ప్రేమతో చూస్తారు, పాఠాలు బాగా చెబుతారు' అని పేర్కొంది. ఇంతటి ఉత్సాహం నేహాలో ఎందుకు కలిగిందో వ్యాఖ్యానించండి.

**(లేదా)**

చాలామంది వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలనే కోరుకుంటారు. అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగం చేయడానికి వీరు ఎందుకు ఇష్టపడటం లేదు? మీ అభిప్రాయాలను రాయండి.

**12.** కొందరు అబ్బాయిని కార్పొరేట్ స్కూల్‌లో చదివిస్తారు, అమ్మాయిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఉంటారు. ఇద్దరూ తమ పిల్లలైనప్పటికీ తల్లిదండ్రులు ఇలా ఎందుకు చేస్తున్నారు?

**(లేదా)**

నీటి కాలుష్యం వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 50 లక్షల మంది చనిపోతున్నారని అంచనాలు తెలియజేస్తున్నాయి. మానవుడికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న నీరు ఎలా కలుషితం అవుతుంది?

**13.** మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

ఎ) 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

2. కృష్ణానదికి గల పెద్ద ఉపనది

3. కేరళలో భూగర్భ జలాలపై వివాదం జరిగిన గ్రామం

4. నీలగిరి పర్వతాలు, పడమటి కనుమలు కలిసే ప్రదేశం

**(లేదా)**

బి) 1. ఆదర్శ గ్రామ పథకం కింద ఎన్నికైన గ్రామం

2. భారతదేశ దక్షిణాది అంచు

3. మలబార్ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం

4. మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$20 \times \frac{1}{2} = 10$

**14.** కింది వాక్యాల్లో సరికానిది. ( )

A) నిమ్న హిమాలయ శ్రేణిలో సిమ్లా ఉంది.
B) ఊటీని ఉదగ మండలం అని కూడా అంటారు.
C) మలబార్ తీర ప్రాంతం కేరళలో ఉంది.
D) ద్వీపకల్ప నదుల్లో పెద్ద నది కృష్ణా.

**15.** గ్రీన్‌విచ్ ప్రామాణిక కాలానికి, భారతదేశ ప్రామాణిక కాలమానానికి తేడా ఉన్న గంటలు ( )

A) 4 గంటలు B) $4\frac{1}{2}$ గంటలు C) 5 గంటలు D) $5\frac{1}{2}$ గంటలు

**16.** అన్నిటికంటే ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణి ( )

A) హిమాద్రి B) నిమ్న హిమాలయాలు C) శివాలిక్ శ్రేణి D) పూర్వాంచల్

**17.** గంగానదికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది? ( )

i) చిత్తడి నేలలను 'టెరాయి' ప్రాంతం అంటారు.
ii) జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్‌లు ఉపనదులు.
iii) రెండు నదుల కలయిక.
iv) అరుణాచల్‌ప్రదేశ్‌లో నైరుతి దిశగా పెద్ద మలుపు తిరుగుతుంది.

A) i, iv మాత్రమే B) iii, iv మాత్రమే C) i, iii మాత్రమే D) ii, iii మాత్రమే

**18.** థార్ ఎడారిలో ఉన్న ఒకే ఒక్క నది ( )

A) లూని B) మహి C) సబర్మతి D) మహానది

**19.** 'సగటు' కిందివాటిలో దేన్ని తెలపదు? ( )

A) ప్రజల ఆదాయాలు
B) ప్రజల మధ్య అంతరాలు
C) ఎ, బి
D) ఏదీకాదు

**20.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి. ( )

1. వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.
2. ఒకరికి అభివృద్ధి అయ్యింది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు.

A) 1 మాత్రమే సరైంది B) 1, 2 సరైనవే C) 2 మాత్రమే సరైంది D) 1, 2 సరైనవి కావు

**21.** తుంగభద్ర నదీ జలాలను పంచుకునే రాష్ట్రాలు ( )

A) కర్ణాటక, తెలంగాణ
B) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
C) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
D) కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

**22.** కృష్ణా, గోదావరి నదులు తూర్పు దిశవైపు ప్రవహించడానికి కారణం ( )

A) పశ్చిమ కనుమల్లో పుట్టడం
B) దక్కన్ పీఠభూమి తూర్పువైపు వాలి ఉండటం
C) తూర్పున బంగాళాఖాతం ఉండటం
D) పైవన్నీ

www.eenadupratibha.net

**23.** బ్రహ్మపుత్ర నదిని ఇలా కూడా పిలుస్తారు. ( )

A) సాంగ్‌పో B) సియాంగ్ C) దిహాంగ్ D) ఇవన్నీ

**24.** భూగర్భ జలాలపై.. ( )

A) భూ యజమానికి హక్కు ఉండకూడదు.

B) భూ యజమానికి హక్కు ఉండాలి.

C) భూయజమానికి కొన్ని నియమాలతో హక్కు ఉండవచ్చు

D) ఏదీకాదు

**25.** హివారే బజారులోని నిషేధాలు ( )

A) చెట్లను నరకడం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం.

B) మత్తు పానీయాలు, అధిక సంతానం.

C) సాగునీటికి బోరుబావులు తవ్వడం, బయటివారికి భూమి అమ్మడం.

D) పైవన్నీ

★ కింది పట్టికను పరిశీలించి **26, 27, 28, 29** ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

**భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు 2009 – 2010 (%)**

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

**26.** వ్యవసాయ రంగంలోని అత్యధిక కార్మికులు ఎక్కడ నివసిస్తున్నారు. ( )

A) పట్టణ ప్రాంతాల్లో B) గ్రామీణ ప్రాంతాల్లో

C) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో D) ఏదీకాదు

**27.** చాలామంది స్త్రీలు ఈ రంగంలో ఉపాధి పొందుతున్నారు. ( )

A) వ్యవసాయ రంగం B) పారిశ్రామిక రంగం

C) వ్యవస్థీకృత రంగం D) సేవా రంగం

**28.** పట్టణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సేవా రంగాల్లో ఉపాధి పొందుతున్న వారి శాతం ( )

A) 95% కంటే ఎక్కువ B) 85% కంటే తక్కువ

C) 90% కంటే ఎక్కువ D) 90% కంటే తక్కువ

**29.** స్త్రీ పురుషుల నిష్పత్తితో పోలిస్తే స్త్రీలు కొద్ది శాతం మాత్రమే ఉపాధి పొందుతున్న రంగం ( )

A) పారిశ్రామిక రంగం B) వ్యవసాయ రంగం

C) సేవా రంగం D) పారిశ్రామిక, సేవా రంగాలు

**30.** క్లైమోగ్రాఫ్ వేటిని సూచిస్తుంది? ( )

A) ప్రదేశం, ఎత్తు B) ఉష్ణోగ్రత, వర్షపాతాల్లో వ్యత్యాసం

C) రేఖాంశాలు D) అక్షాంశాలు

www.eenadupratibha.net

www.eenadupratibha.net

★ కింది పటాన్ని పరిశీలించి **31, 32** ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.




**పీడనం, రుతుపవనాలు**

**31.** అధిక పీడన పవనాలు వీచే దిశ ( )

A) ఉత్తరం నుంచి దక్షిణం B) దక్షిణాది నుంచి ఉత్తరం

C) ఉత్తరం నుంచి పడమరకు D) ఇవన్నీ

**32.** నైరుతి రుతుపవనాలు భారతదేశంలో ముందుగా ఏ తీరాన్ని తాకుతాయి? ( )

A) ఉత్కళ తీరం B) సర్కారు తీరం

C) మలబార్ తీరం D) కోరమాండల్ తీరం

**33.** ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాల పాటు ఒక క్రమాన్ని చూపే వాతావరణ పరిస్థితులను ఇలా అంటారు. ( )

A) అవపాతం B) శీతోష్ణస్థితి C) బాష్పోత్సేకం D) బాష్పీభవనం

www.eenadupratibha.net

www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు – A

### సెక్షన్ – I

**1. వేసవి కాలంలో కోల్‌కతాతో పోలిస్తే డార్జిలింగ్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఎందుకు ఉంటుంది?**

జ: ★ సముద్ర మట్టం నుంచి ఎత్తుకి వెళుతున్న కొద్దీ ప్రతి 1000 మీటర్లకు 6.4°C చొప్పున ఉష్ణోగ్రత తగ్గుతుంది.

★ కోల్‌కతా సముద్ర మట్టానికి 5.1 మీటర్ల ఎత్తులో ఉండగా డార్జిలింగ్ 2010 మీటర్ల ఎత్తులో ఉంది. అందువల్ల కోల్‌కతాతో పోలిస్తే డార్జిలింగ్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

**2. కేరళలోని పెరుమట్టి గ్రామానికి సంబంధించిన భూగర్భ జలాలపై కోర్టులో రెండు పరస్పర విరుద్ధ తీర్పులు వెలువడ్డాయి. ఇలా ఎందుకు జరిగింది?**

జ: ★ భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి. అవి ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కావు.

★ ఈ చట్టాలను భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో రూపొందించారు. అందువల్ల భూగర్భ జలాలపై రెండు పరస్పర విరుద్ధ తీర్పులు వెలువడ్డాయి.

**3. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలను రాయండి.**

జ: ★ మానవ జీవితంలో ఆదాయం ఒక్కటే ముఖ్యమైంది కాదు.

★ సమానత్వం, స్వేచ్ఛ, భద్రత; ఇతరుల నుంచి స్నేహాన్ని, గౌరవాన్ని, అభిమానాన్ని పొందడం లాంటి ఇతర అంశాలూ ఉన్నాయి.

**4. ద్వీపకల్పంలోని పీఠభూమి ఏది? దాని సరిహద్దులను రాయండి.**




జ: ★ ద్వీపకల్పంలోని పీఠభూమి దక్కన్ పీఠభూమి.

**ఉత్తరాన:** సాత్పూరా పర్వతాలు

**దక్షిణాన:** నీలగిరి పర్వతాలు

**తూర్పున:** తూర్పు కనుమలు

**పశ్చిమాన:** పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

## సెక్షన్ – II

**5. సేవారంగం ఇతర రంగాల కంటే ఎందుకు భిన్నమైంది?**

జ: సేవా రంగం (తృతీయ రంగం) ఇతర రంగాల కంటే భిన్నమైంది. ఎందుకంటే

★ గత 50 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో సేవా రంగానికి లభిస్తున్న ప్రాధాన్యం మారుతూ వస్తోంది.

★ ప్రథమ, ద్వితీయ రంగాల కంటే ఇది అతిపెద్ద రంగంగా అభివృద్ధి చెందుతోంది.

★ మొత్తం ఉత్పత్తిలో సేవా రంగం ప్రముఖ స్థానంలో ఉంది.

★ సేవా రంగం ఇతర రంగాల అభివృద్ధికి పరిపూరక రంగంగా పని చేస్తుంది.

★ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ, పరిశ్రమల రంగాలు పుష్టినిస్తే సేవారంగం దాన్ని ఆధునికీకరిస్తుంది.

**6. మానవ తప్పిదాల వల్ల నీరు వృథా అవుతోంది. దీని నివారణకు మీరు ఇచ్చే సూచనలు ఏవి?**

జ: నీరు మానవుడి మనుగడకు ప్రధానమైన వనరు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల కొన్నిరోజుల తర్వాత నీటి లభ్యత తగ్గిపోతుంది. వీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రపంచ ప్రజలందరిపైనా ఉంది.

సూచనలు:

★ ఏ అవసరానికైనా తగినంత నీటినే వినియోగించుకోవాలి.

★ ఇళ్లల్లోనూ, పబ్లిక్ పైపుల్లోనూ లీకేజీ లేకుండా చూడాలి.

★ పైపుల ద్వారా శుభ్రపరచుకునే విధానానికి స్వస్తి చెప్పి, మగ్గుల్లో నీటిని నింపుకుని వాడాలి.

★ ఇంకుడు గుంతలు తవ్వాలి. వాటిలోకి వర్షం నీరు వెళ్లేలా చూడాలి.

★ చెత్తను, ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు. దీనివల్ల వర్షం నీరు భూమి లోపలికి ఇంకదు.

★ వరదల సమయంలో సముద్రంలో కలిసిపోతున్న నీటిని ప్రాజెక్టులు, ఇతర పథకాల ద్వారా మళ్లించాలి.

**7. కింద ఇచ్చిన నదులను హిమాలయ నదులు, ద్వీపకల్ప నదులు, ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర భాగంలో పుట్టిన గంగానదీ వ్యవస్థకు చెందిన నదులుగా వర్గీకరించండి.**

గోదావరి, సింధు, చంబల్, కృష్ణ, మహానది, సింధ్, బ్రహ్మపుత్ర, బేత్వా, గంగా, కేన్, కావేరి, సోన్.

జ:

| హిమాలయ నదులు | ద్వీపకల్ప నదులు | గంగానదీ వ్యవస్థకు చెందిన నదులు |
|---|---|---|
| గంగా | మహానది | బేత్వా, కేన్ |
| బ్రహ్మపుత్ర | కావేరి | సోన్ |
| సింధు | గోదావరి | చంబల్, సింధ్ |

**8. 19వ శతాబ్దం నుంచి భూగోళం చాలా వేగంగా వేడెక్కుతుంది అని అంటున్నారు. ఇలా జరగడానికి మానవుడు ఎంతవరకు కారకుడు?**

జ: భూగోళం చాలా వేగంగా వేడెక్కడానికి కారణం ముమ్మాటికీ మానవుడే. ఎందుకంటే...

★ వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమల స్థాపనకు విచ్చలవిడిగా అడవులను నరికి వేస్తున్నారు. దీనివల్ల ఆక్సిజన్ శాతం తగ్గి కార్బన్‌డైఆక్సైడ్ శాతం బాగా పెరిగిపోతుంది.

★ శిలాజ ఇంధనాలు, ఫ్రిజ్‌లు, ఏసీల వాడకం బాగా పెరగడం వల్ల వాతావరణాన్ని కాలుష్యం కమ్మేసింది.

★ మానవుడి అవసరాలకు ఉపయోగపడే ఖనిజాల కోసం గనులు తవ్వడం, అణువిద్యుత్ కేంద్రాల ఏర్పాటు కూడా వేడిని పెంచేస్తున్నాయి.

★ పారిశ్రామిక విప్లవం తర్వాత నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పారిశ్రామిక కాలుష్యం కూడా పెరిగింది.

9. i) 1972 – 73లో ఏ రంగంలో జి.డి.పి. వాటా తక్కువగా ఉంది?




జ: 1972 – 73లో పరిశ్రమల రంగంలో జి.డి.పి. వాటా తక్కువగా ఉంది.

★ సేవల రంగంలో కూడా వ్యవసాయ రంగం కంటే జి.డి.పి. వాటా తక్కువగానే ఉంది.

**ii) 1972 – 73లో వ్యవసాయ పరంగా 43% ఉన్న జి.డి.పి. వాటా 2009 – 2010లో 17%కి తగ్గిపోయింది. ఎందుకిలా జరిగింది?**

జ: 1972 – 73 తర్వాత వ్యవసాయ పరంగా జి.డి.పి. వాటా తగ్గడానికి కారణం వ్యవసాయ రంగంలో కార్మికులు అల్ప ఉపాధిని కలిగి ఉండటం అని చెప్పవచ్చు.

## సెక్షన్ – III

**10. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు? దీనికి గల కారణాలు తెలపండి.**

జ: ★ హిమాలయ నదులైన గంగా, సింధు, బ్రహ్మపుత్ర వాటి ఉపనదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రు మట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారం కలిగి, దిగుబడిని ఎక్కువగా ఇస్తాయి.

★ పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాల్లా సారవంతమైనవి కావు.

★ ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవనదులు. వర్షాలు, మంచు కరగడం వల్ల ఇవి నిరంతరం నీటిని కలిగి ఉంటాయి.

★ దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇవి వర్షాలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ ప్రవహించే నదుల్లో కొన్ని పూర్తిగా ఎండిపోయే పరిస్థితి కూడా ఉంటుంది. దక్కన్ పీఠభూమి ప్రాంతంలో రెండో పంటకు సాగునీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడాల్సి ఉంటుంది.

★ మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు.

(లేదా)

ప్ర: **భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి?**

జ: భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు నాలుగు. అవి..

1) అక్షాంశం 2) భూమికి – నీటికి గల సంబంధం

3) భౌగోళిక స్వరూపం 4) వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ

**1) అక్షాంశం**

★ ఒక ప్రదేశం ఉష్ణోగ్రత దాని అక్షాంశంపై ఆధారపడి ఉంటుంది. ఉన్నత అక్షాంశాల కంటే నిమ్న అక్షాంశాల వద్ద ఉష్ణోగ్రత ఎక్కువ.

★ దక్షిణ భారతదేశం భూమధ్య రేఖకు దగ్గరగా ఉష్ణమండలంలో ఉండటం వల్ల ఉత్తర భారతదేశం కంటే అధిక ఉష్ణోగ్రతను కలిగి ఉంటుంది.

**2) భూమికి – నీటికి మధ్య గల సంబంధం**

★ భూభాగంతో పోలిస్తే జల ప్రాంతాలు నిదానంగా వేడెక్కి నిదానంగా చల్లబడతాయి. ఈ కారణంగా భూ, సముద్ర పవనాలు ఏర్పడి తీర ప్రాంత శీతోష్ణస్థితిని ప్రభావితం చేస్తాయి.

**3) భౌగోళిక స్వరూపం**

★ భౌగోళిక స్వరూపం లేదా ఎత్తు ఒక ప్రదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేస్తుంది.

★ ఈ కారణంగా ఎత్తయిన ప్రాంతాలు వేసవిలో కూడా తక్కువ ఉష్ణోగ్రతను కలిగి వేసవి విడిది కేంద్రాలుగా ఉన్నాయి.

**ఉదా:** సిమ్లా, నైనిటాల్, ముస్సోరి.

**4) వాతావరణంలో ఉపరితల గాలి ప్రసరణ**

★ అత్యంత వేగంగా వీచే ఉపరితల వాయు ప్రవాహాలను 'జెట్ స్ట్రీమ్స్' అంటారు.

★ ఈ జెట్ ప్రవాహం వల్ల చుట్టూ ఉన్న ఉష్ణోగ్రత చల్లగా మారుతుంది.

**11. హిమాచల్‌ప్రదేశ్‌లో పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. అధిక శాతం మంది పిల్లలకు వారి పాఠశాల అనుభవం ఎంతో సంతోషదాయకంగా ఉంది. చంబా గ్రామంలో 4వ తరగతి చదువుతున్న నేహ 'టీచరు మమ్మల్ని ప్రేమతో చూస్తారు, పాఠాలు బాగా చెబుతారు' అని పేర్కొంది. ఇంతటి ఉత్సాహం నేహలో ఎందుకు కలిగిందో వ్యాఖ్యానించండి.**

జ: హిమాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపారు. కాబట్టి అక్కడ అంత విజయం సాధించారు.

★ హిమాచల్‌ప్రదేశ్‌లో పాఠశాల విద్యను ఒక విప్లవంగా పరిగణించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఇక్కడ కూడా విద్యా స్థాయి చాలా తక్కువగానే ఉండేది. అనేక నూతన కార్యక్రమాలు చేపట్టడం వల్ల మార్పు వచ్చింది.

★ పాఠశాలలు తెరిచి చాలావరకు విద్యను ఉచితంగా ఉండేలా లేదా తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా ప్రభుత్వం చూసింది.

★ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు లాంటి కనీస అవసరాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు. కాలం గడుస్తున్న కొద్దీ ఈ సదుపాయాలను మెరుగుపరిచారు.

★ ఎక్కువ మంది పిల్లలు తేలికగా చదువుకోవడానికి మరిన్ని పాఠశాలలు తెరిచి, ఉపాధ్యాయులను నియమించారు.

★ భారతదేశ రాష్ట్రాల్లో ప్రభుత్వ బడ్జెటులో ప్రతి విద్యార్థి చదువుపై ఎక్కువ మొత్తం ఖర్చు పెడుతున్న రాష్ట్రాల్లో హిమాచల్‌ప్రదేశ్ ఒకటి. 2005లో భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కోసం సగటున ప్రతి విద్యార్థిపై రూ.1,049 ఖర్చు పెడుతుంటే, హిమాచల్‌ప్రదేశ్ రూ.2005 ఖర్చు చేస్తుంది.

★ విద్యార్థులకు విద్య భారం కాకుండా చూశారు.

★ విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు చేపట్టారు.

ఉపాధ్యాయులకు పిల్లలపై ఉన్న ప్రేమానురాగాలు నేహ మాటల్లోనే అర్థమవుతోంది. ఈ అంశాలన్నీ హిమాచల్‌ప్రదేశ్‌లోని విద్యార్థుల ఉత్సాహానికి కారణమయ్యాయి.

**(లేదా)**

**ప్ర: చాలామంది వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలనే కోరుకుంటారు. అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగం చేయడానికి వీరు ఎందుకు ఇష్టపడటం లేదు? మీ అభిప్రాయాలను రాయండి.**

**జ: అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగం చేసేందుకు ఇష్టపడక పోవడానికి కారణాలు**

★ అవ్యవస్థీకృత రంగంలో చిన్న సంస్థలు ఉంటాయి. ఇవి సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.

★ ఈ రంగంలో నియమ నిబంధనలు ఉంటాయి కానీ వాటిని అనుసరించరు. అనుసరించేలా చూసేవారు ఉండరు.

★ ఉద్యోగులకు జీతం తక్కువ, భద్రత కూడా ఉండదు.

★ ఎక్కువ పనికి ఎక్కువ వేతనం, ఆర్జిత సెలవులు, సెలవులు, అనారోగ్యంగా ఉన్నప్పుడు కూడా సెలవులు ఉండవు.

★ ఏ కారణం లేకుండా ఉద్యోగం నుంచి తీసేయవచ్చు లేదా మానేయమని చెప్పవచ్చు.

★ పని తక్కువగా ఉండే కొన్ని కాలాల్లో కొంత మందిని పని మానిపించవచ్చు.

★ మారుతున్న మార్కెట్ పరిస్థితి ఉపాధి కల్పిస్తున్న వారి మానసిక స్థాయిపై ఆధారపడి ఉంటుంది.

వ్యవస్థీకృత రంగంలో ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతాయి. అయినప్పటికీ అవ్యవస్థీకృత రంగంలో ఉన్న లోటుపాట్ల వల్ల అందరూ వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలనే కోరుకుంటున్నారు.

**12. కొందరు అబ్బాయిని కార్పొరేట్ స్కూల్‌లో చదివిస్తారు, అమ్మాయిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఉంటారు. ఇద్దరూ తమ పిల్లలైనప్పటికీ తల్లిదండ్రులు ఇలా ఎందుకు చేస్తున్నారు?**

జ: ★ లింగ వివక్ష కారణంగా కొందరు తల్లిదండ్రులు ఇలా చేస్తున్నారు.

★ దేశంలో అనేక ప్రాంతాల్లో మగ పిల్లల చదువుతో పోలిస్తే ఆడపిల్లల చదువుకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

★ అబ్బాయిని చదివిస్తే మన దగ్గరే ఉంటాడని, అమ్మాయికి పెళ్లి చేస్తే అత్తారింటికి వెళ్లిపోతుందనే భావనతో అమ్మాయిల చదువుపై శ్రద్ధ చూపడం లేదు.

★ అమ్మాయిలను బాగా చదివిస్తే ఉద్యోగం వచ్చినప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందనీ, అందుకు పంపడానికి కొందరు ఇష్టపడక పోవడం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.

★ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, యాసిడ్ దాడులు, వేధింపుల వల్ల ఆడపిల్లలను చదివించడానికి ఇష్టపడటం లేదు.

**(లేదా)**

**ప్ర: నీటి కాలుష్యం వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 50 లక్షల మంది చనిపోతున్నారని అంచనాలు తెలియజేస్తున్నాయి. మానవుడికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న నీరు ఎలా కలుషితం అవుతుంది?**

జ: నీరు కింది విధంగా కలుషితం అవుతుంది.

★ చెత్తను విచక్షణారహితంగా ఎక్కడపడితే అక్కడ వేయడం.

★ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం.

★ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను కాలువలు, నదుల్లోకి వదలడం.

★ దుస్తులను, పశువులను నీటి ప్రవాహాల్లో కడగటం.

★ పంట పొలాల్లో కృత్రిమ ఎరువులు, రసాయనిక మందులు ఉపయోగించడం.

★ ఆమ్ల వర్షాలు, ఓడల నుంచి లీకేజీ అయిన ఆయిల్స్ సముద్రాల్లో కలవడం వల్ల నీరు కలుషితం అవుతుంది.

www.eenadupratibha.net

**13.** మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

ఎ) 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

2. కృష్ణానదికి గల పెద్ద ఉపనది

3. కేరళలో భూగర్భ జలాలపై వివాదం జరిగిన గ్రామం

4. నీలగిరి పర్వతాలు, పడమటి కనుమలు కలిసే ప్రదేశం

జ:




(లేదా)

www.eenadupratibha.net

బి. 1. ఆదర్శ గ్రామ పథకం కింద ఎన్నికైన గ్రామం

2. భారతదేశ దక్షిణాది అంచు

3. మలబార్ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం

4. మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం

జ:




## పార్టు – B సమాధానాలు

### సెక్షన్ – IV

14-D; 15-D; 16-A; 17-C; 18-A; 19-B; 20-B; 21-D; 22-B; 23-D; 24-A; 25-D; 26-B; 27-A; 28-C; 29-D; 30-B; 31-A; 32-C; 33-B.

రచయిత: బొమ్మిడి నారాయణరావు